

ఆందోళన చేస్తున్న హెచ్‌సీయూ విద్యార్థులను బలవంతంగా లాక్కెళ్తున్న పోలీసులు


నమస్తే తెలంగాణ

# హైదరాబాద్

హైదరాబాద్- మేడ్చల్

I | హైదరాబాద్, బుధవారం 2 ఏప్రిల్ 2025 | HYDERABAD




విద్యార్థుల ఉద్యమానికి మద్దతుగా వచ్చిన వామపక్ష నేతను అడ్డుకుంటున్న పోలీసులు




నిరసన చేయొద్దంటూ నిలువరిస్తున్న పోలీసుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి



# మా భూమి హక్కు

## హెచ్‌సీయూలో పోరాటం ఆపేదేలే అంటున్న విద్యార్థులు

### రోజురోజుకూ ఉధృతమవుతున్న ఉద్యమం

### రేవంత్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



కొండాపూర్, ఏప్రిల్ 1: హెచ్‌సీయూలో విద్యార్థుల ఆందోళన ఉధృతంగా సాగుతున్నది. తరగతులను బహిష్కరించి మెయిన్ గేట్ వద్దకు భారీ ర్యాలీగా తరలి వచ్చి అక్కడే బైఠాయించి కాంగ్రెస్ పాలనకు, సీఎం రేవంత్‌రెడ్డి నియంతృత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హెచ్‌సీయూ నుంచి పోలీసులు వెళ్లిపోవాలంటూ నినదించగా పోలీసులు, విద్యార్థులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా విద్యార్థులను వర్సిటీలోకి నెట్టేసి ప్రధాన గేట్ మూసేయగా.. వారు విశ్వవిద్యాలయం లోపల టెంట్ వేసుకొని ఆందోళన కొనసాగిస్తున్నారు. విద్యార్థులు చేస్తున్న ఈ ఉద్యమానికి పలు రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల యూనియన్లు మద్దతు తెలిపాయి. ఇందులో భాగంగా మంగళవారం సీపీఎం, సీపీఐ, బీజేవైఎం, బీజేపీ, పీఎస్‌యూ స్టూడెంట్ యూనియన్ల ప్రతినిధులు సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకోగా పోలీసులు వారిని అడ్డుకొన్నారు. ఈడ్చుకుంటూ తీసుకు వెళ్లి వాహనాల్లో పడేశారు. నార్సింగి, కొల్లూరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో వర్సిటీ ప్రధాన గేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

(మిగతా IIవ పేజీలో)




## ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి



హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాల భూములను విశ్వవిద్యాలయానికే అప్పగించాలి. ఈ భూములను ఎలాగైనా చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యత నుంచి తప్పుకోవడం సిగ్గుచేటు. యూనివర్సిటీ భూముల కోసం ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జి చేయడం దుర్మార్గం. శత్రువులపై యుద్ధానికి వెళ్లినట్లు ప్రభుత్వం బుల్డోజర్లతో దండెత్తడం ఎంతవరకు సమంజసం. రేవంత్‌రెడ్డి కుట్రలను ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలి.

- ఎమ్మెల్యే ముఠాగోపాల్

## మేం వ్యతిరేకం..



భూముల అమ్మకానికి మేం వ్యతిరేకం..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమి అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ పోరాడుతున్న విద్యార్థులను అరెస్టు చేయడం బాధాకరం. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల్లో ఎంతో జీవ వైవిధ్యం ఉన్నది. పర్యావరణానికి హాని కలిగించేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉండటం ఎంతవరకు సమంజసం?. విద్యార్థుల పోరాటాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

- కృష్ణారావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే

# పచ్చటి వనంపై సర్కార్ మరణశాసనం




### అరుదైన జీవజాతులకు ప్రాణ సంకటంగా ప్రభుత్వ నిర్ణయాలు

### ఏడాదిన్నర పాలనలోనే 1159 జాతుల మొక్కలు..493 జాతులు కనుమరుగు

### రియల్ హబ్‌లుగా హెచ్‌సీయూ, వ్యవసాయ వర్సిటీ, దామగుండం అడవులు

### అదే పదేండ్ల కేసీఆర్ పాలనలో 58 శాతం పెరిగిన జీవవైవిధ్యం




సిటీ బ్యూరో, ఏప్రిల్1(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహానగరం జీవ వైవిధ్యానికి కేంద్రం. గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ పచ్చటి ప్రకృతి పెనవేసుకుని ఉంది. వేలాది ఎకరాల్లో అరుదైన జీవ జాతులు ఉన్నాయి. వేలాది పక్షి జాతులు, వందలాది అరుదైన జంతువులు, లక్షలాది ఔషధ మొక్కలు నగర శివారుల్లోని భూముల్లో ఉన్నాయి. ఇవన్నీ విశ్వ నగరానికి ఊపిరితిత్తుల్లా పనిచేస్తున్నాయి. గ్రేటర్ ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందజేస్తున్నాయి. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో జీవవైవిధ్యం గణనీయంగా పెరిగింది. కేసీఆర్ ముందు చూపుతో మహా నగరంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని జీవన ప్రమాణాలు పెంచేవిధంగా నిర్ణయాలు తీసుకున్నారు. నగరం చుట్టూ ఉన్న ప్రకృతి సంపదకు ఎలాంటి నష్టం కలిగించకుండా జీవవైవిధ్యాన్ని పెంపొందించారు. పదేండ్లలో కోటి మొక్కలను నాటి అటవీ విస్తీర్ణాన్ని పెంచి పర్యావరణాన్ని కాపాడారు. కాలుష్యం పెరగకుండా (మిగతా IIవ పేజీలో)



## ఓయూలో భారీ ర్యాలీ..

### విద్యార్థులను అడ్డుకున్న పోలీసులు.. స్వల్ప ఉద్రిక్తం

ఉస్మానియా యూనివర్సిటీ: హెచ్‌సీయూ భూములను వేలం వేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓయూలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేసిన అనంతరం ర్యాలీ తీస్తుండగా పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. వారిని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ తుంగబాలు, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర (మిగతా IIవ పేజీలో)




ఓయూలో నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులు

## ప్రగతి నగర్‌లో రేవంత్ దిష్టిబొమ్మ దహనం


దుండిగల్, ఏప్రిల్ 1: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడం సిగ్గుచేటని ఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ భగత్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుకు నిరసనగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లోని మూడు కోతుల బొమ్మ చౌరస్తా వద్ద మంగళవారం ముఖ్యమంత్రి (మిగతా IIవ పేజీలో)




హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రగతినగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

## ఏండ్లుగా పాతుకుపోయి చేతివాటాలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): ఒకే పోలీస్ స్టేషన్‌లో ఏండ్ల తరబడి పనిచేస్తున్న వారిపై ఉన్నతాధికారులు దృష్టి పెడుతున్నారు. గ్రేటర్ పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్లలో చాలాకాలంగా అదే పోలీస్‌స్టేషన్ , డివిజన్ పరిధిలో పాతుకుపోయిన సిబ్బందిపై రోజురోజుకూ ఆరోపణలు పెరుగుతున్నాయి. పీఎస్‌కు వచ్చే ఫిర్యాదుదారులు మొదలుకొని నిందితుల వరకూ ఎవరినీ వదలకుండా వసూళ్లకు పాల్పడుతున్నారని సాక్షాత్తూ పోలీస్ కమిషనర్ దృష్టికే చాలా ఫిర్యాదులు వచ్చాయి. ఇటీవల వెస్ట్ జోన్‌లో కొందరు సిబ్బందికి స్థానచలనం కల్పించినప్పటికీ, మిగతా జోన్లలో కూడా ఇదే తరహాలో ఉన్నవారందరి లిస్ట్ తయారు చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి విషయంలో ఎలాంటి పరిస్థితుల్లో తగ్గేది లేదని, వారిని కచ్చితంగా ట్రాన్స్‌ఫర్ చేయడానికి సీపీ నిర్ణయించినట్లు తెలిసింది. అసలు ఈ బదిలీలు కొద్ది రోజుల ముందే జరగాల్సి ఉండగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి జాబితా తయారవుతుండగానే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో బదిలీల నిర్ణయాన్ని పక్కన పెట్టి ఆయా జోన్ల ఉన్నతాధికారులను అలర్ట్ చేసినట్లు తెలిసింది.



### ఎన్నో ఏండ్లుగా ఒకే పీఎస్‌లో!

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఏడు జోన్ల పరిధిలో మొత్తం 71 పీఎస్‌లు ఉన్నాయి. ఇందులో కొత్తగా వెస్ట్‌జోన్‌లో బోరబండ, మధురానగర్, మాసబ్‌ట్యాంక్, ఫిల్మ్‌నగర్ ఉండగా.. ఈస్ట్ జోన్‌లో వారాసిగూడ, సౌత్‌వెస్ట్‌జోన్‌లో గుడిమల్కాపూర్, సౌత్‌ఈస్ట్ జోన్‌లో (మిగతా IIవ పేజీలో)



బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మచ్చబొల్లారం హిందూ శ్మశానవాటిక పరిరక్షణ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

## మీ పోరాటానికి ధన్యవాదాలు

### మచ్చబొల్లారం హిందూ శ్మశాన వాటిక పరిరక్షణకు ఎమ్మెల్యే మర్రి కృషి

### అసెంబ్లీలో గళ మెత్తి.. ప్రభుత్వంపై ఆగ్రహం

### క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

మల్కాజిగిరి, ఏప్రిల్1 : హిందూ శ్మశాన వాటికను పరిరక్షిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మచ్చబొల్లారం హిందూ శ్మశాన వాటిక పరిరక్షణ నాయకులు ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిని కలిసి శ్మశాన వాటికను కబ్జా నుంచి రక్షించేందుకు చేస్తున్న పోరాటానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్మశాన వాటికను ఆక్రమించి డంపింగ్ యార్డుగా మార్చడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మచ్చబొల్లారంలోని హిందూ శ్మశాన వాటికను పరిరక్షించడానికి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీశానని అన్నారు. చట్టబద్ధంగా శ్మశాన వాటికను అప్పగించేంతవరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, రమేష్, అనిల్ కిశోర్ పాల్గొన్నారు.

# భయం గుప్పిట్లో నగరం

### మహిళల భద్రతపై ఆందోళన

### మొన్న ఎంఎంటీఎస్‌లో లైంగిక దాడికియత్నం

### నేడు కారులో విదేశీయువతిపై లైంగిక దాడి

### వరుస ఘటనలు.. ప్రభుత్వంలో లేని చలనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): మహిళల భద్రతపై నగరవాసుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. వెంటవెంటనే జరుగుతున్న దాడులు భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. స్థానికులు, ఇతర రాష్ర్టాలకు చెందిన మహిళలతో పాటు విదేశీయులను సైతం పోకిరీలు, కామాంధులు వదలడం లేదు. రోడ్లపై జులాయిగా తిరిగే వారు మహిళలు ఒంటరిగా కన్పిస్తే చాలు కిరాతకంగా ప్రవర్తిస్తున్నారు. హైదరాబాద్ నడిబొడ్డున, శివారులలో ఎక్కడ చూసినా మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతుండడంతో షీ టీమ్స్ ఎక్కడ అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జర్మనీకి చెందిన యువతిని కారులో బెదిరించి ఆ కారు డ్రైవర్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కారులో ఐదుగురు మైనర్లతో పాటు బాధితురాలి స్నేహితుడిని కూడా వెంటబెట్టుకొని వెళ్లిన కామాంధుడు వాళ్లందరిని రోడ్డుపై వదిలేసి, బాధితురాలిని నిర్జన ప్రదేశానికి తీసికెళ్లి కారులో లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో సోషల్‌మీడియాలో హైదరాబాద్‌లో దిగజారుతున్న శాంతి భద్రతలపై పలువురు నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల మేడ్చల్‌కు ఎంఎంటీఎస్‌లో వెళ్తున్న యువతిపై లైంగిక దాడి యత్నం జరగడంతో బాధితురాలు కామాంధుడి నుంచి తప్పించుకోవడానికి రైల్లో నుంచి దూకి తీవ్ర గాయాలపాలయ్యింది. అంతకు ముందు మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో బాలీవుడ్ నటిపై దాడి జరిగడం ఆందోళన కల్గిస్తోంది.

### పెరుగుతున్న హత్యలు.. లైంగికదాడులు

హైదరాబాద్‌లో ఒక పక్క హత్యలు.. మరో పక్క లైంగిక దాడులు పెరుగుతుండడంతో శాంతి భద్రతలు ప్రశ్నార్థకంలో పడుతున్నాయి. చీమ చిటుక్కుమన్నా తెలిసే టెక్నాలజీ ఉన్నా పోలీసులు మాత్రం వరుస ఘటనలను నిలువరించలేకపోతున్నారు. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ సరిగ్గా లేకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. శివారు ప్రాంతాలలోనూ కామాంధులు రెచ్చిపోవడం ఆందోళన కల్గిస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌కు దేశ విదేశాలతో పాటు ఆయా రాష్ర్టాలు, జిల్లాల నుంచి ప్రతి నిత్యం వేలాది మంది టూరిస్టులు వచ్చిపోతున్నారు. అలాంటిది ఇలాంటి ఘటనలు జరిగితే హైదరాబాద్ ప్రతిష్ఠకు భంగం కలుగుతున్నదని నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో శాంతి భద్రతలు పకడ్బందీగా ఉండేలా పోలీసులు సరైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## మహిళల రక్షణలో సర్కారు వైఫల్యం

### కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బడంగ్‌పేట్, ఏప్రిల్1: కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న లైంగిక దాడులు, హత్యలను నివారించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ మహిళలపై దాడులు జరుగుతుంటే ఇక రక్షణ ఎక్కడ ఉందని ఆమె మండిపడ్డారు. నాగర్‌కర్నూల్‌లో జరిగిన ఘటన మరువక ముందే మరో మహిళ కామాంధుల కర్కశత్వానికి బలైందన్నారు. హైదరాబాద్ మహానగరంలో నడిబొడ్డున ఒక విదేశీ మహిళపై లైంగికదాడి జరిగితే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. రేవంత్ చేతగాని పాలనతోనే రాష్ట్రంలో మహిళలపై హింస పెరిగిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి మహిళలను కోటీశ్వరులుగా మార్చడం కాదు.. ముందు వారి ప్రాణాలు కాపాడాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు కన్నీళ్లు తప్ప ఏమీ మిగలలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు.



నగరంలోని లక్డీకాపూల్‌లో ఎండలో నిలబడి బస్సుల కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు